

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 18, మార్చి 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం





## ఎం ఎల్ ఏ జారే ఆదినారాయణ కు వినతుల వెల్లువ

# క్యాంప్ ఆఫీస్ లో జన సందోహం




3 లో..


# ప్రవీణ్ కేరాఫ్ గంజిబాబు

## పేమెంట్ ఇచ్చేది తీసుకునేది ఇతనే

- దందాలో ఆర్థిక లావాదేవీలు నడిపిస్తాడు
- ఇతని కనుసన్నుల్లో బ్రోకర్లతో జూదం
- హమాలీలు,కూలీలు టార్గెట్ గా మట్కా దందా

**లక్ష్మీదేవిపల్లి/చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )-** మనుషులను బానిసలుగా చేసి కుటుంబాలను వీధిపాలు చేసే జూదం ఏంటంటే ముక్కలాట ,మరోపేరు పేకాట జూదం అని అందరికి తెలిసిందే .కానీ అంతకంటే దారుణమైన జూదం మట్కా జూదం .పేకాట జూదం కుటుంబాలను వీధిపాలు మాత్రమే చేస్తుంది కానీ మట్కా జూదం మనుషుల్ని సైతం బలితీసుకుంటుందని అంటున్నారు విశ్లేషకులు .అలాంటి మాయదారి జూదాన్ని చాతకొండ కేంద్రంగా జిల్లా కేంద్రం కొత్తగూడెం చుట్టుపక్కల నడిపిస్తున్నారు గంజిబాబు అతని అనుచరులు. ఒక్కడే ఇదంతా చేయగలడా అని అనుమానం రావొచ్చు కూడా .ఇతని ఆటను నడిపేందుకు కొత్తగూడెం పట్టణం ,చుంచుపల్లి ,లక్ష్మీదేవిపల్లి మండలాల్లో 20 నుండి 30 మంది వరకు అనుచరులున్నారు సుమా .







2 లో..

## తనను గెలిపిస్తే ఇల్లందు నియోజకవర్గాన్ని

# సస్యశ్యామలం చేస్తా

- ఎంపీ కవిత ఇల్లందు అభివృద్ధికి తట్టెడు మన్ను కూడా పోయలేదు
- మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్




2 లో..

## పదవ తరగతి పరీక్షలు షూరు

-నేటి నుండి ఏప్రిల్ 2 వరకు పది పరీక్షలు
-హాజరుకానున్న 12,341 మంది విద్యార్థులు
-303 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసిన అధికారులు
-దివ్యాంగులకు ప్రత్యేక రూములో పరీక్షలు
-అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్
-విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.



2 లో..

# కళ్ళు మూసుకున్నారు

## -విచ్చలవిడిగా ఆక్రమణలు -పట్టించుకుని మున్సిపల్ అధికారులు





2 లో..

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పారిశ్రామిక పట్టణమైన పాల్వంచలో రోజురోజుకు అక్రమణాల సంఖ్య పెరిగిపోతుంది. పట్టణంలోని ఏ గల్లీలోకి వెళ్లిన రహదారులు డ్రైనేజీలు ఆక్రమించి నిర్మాణాలు జరుపుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. మురికివాడల ప్రాంతాలైన ఇందిరా కాలనీ, హమాలీ కాలనీ, జయమ్మ కాలనీ తదితర ప్రాంతాల్లో రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు.

# ప్రవీణ్ కేరాఫ్ గంజిబాబు

ఈ అనుచరుల్లో ఇద్దరు కీలకంగా ఈ దందాను పర్యవేక్షిస్తూ ఉంటారు.లక్ష్మీదేవిపల్లి మండలంలోని బియ్యం గోదాం దగ్గర మొదలుపెడితే రుద్రంపూర్ లో ఆగుతుంది వీరి కలెక్షన్లు .ఈ దందాలో ఆర్థిక లావాదేవీలన్నీచూసేది ప్రవీణ్ అని ఈ ఆటను ఆడించేవారు చెప్పుండటం గమనర్హాం.కలెక్షన్ బాయ్ అవతారమెత్తిన ప్రవీణ్ పై కూడా పలు పోలీస్ స్టేషన్లలో కేసులున్నట్లు సమాచారం .నమ్మశక్యం కానీ విషయం ఏంటంటే మట్కా దందా మానేశానంటాడు కానీ నడిపించేదంతా గంజిబాబే అంటూ పలువురు విమర్శిస్తున్నారు . ఎక్కువగా హమాలీలు ..దినసరి కూలీలు ఈ ఆటకు బానిసలవుతున్నారని చెప్పుకుంటున్నారు .ఈ మట్కా రూ .10 రూపాయలనుండి మొదలవుతుంది కాబట్టి 10 తో పోయేదిముందని మొదలుపెట్టి ఆకర్షితులై ..బానిసలై అప్పులు చేసి వేళల్లో ఆడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి .ముఖ్యంగా లక్ష్మీదేవిపల్లి హమాలీ అడ్డా ,మార్కెట్ యార్డ్ ,పాత బస్ డిపో సెంటర్,రైతుబజార్ ,సేవనిస్ కూరగాయల మార్కెట్ ,మెయిన్ హాస్పిటల్ ఏరియా , మేదరబస్తీ రైస్ మిల్ అడ్డా ,రామాంజనేయ కాలనీ ,బాబు క్యాంపు,రామవరం ,రుద్రంపూర్ ఏరియాలలో నడిచే ఈ దందాలో కలెక్షన్లు చేసేది గెలిస్తే పేమెంట్ లు ఇచ్చేదంతా ప్రవీణేనటా. ఈ కలెక్షన్లు అన్ని ఈ రోగాన్ని అంటించిన మట్కా కింగ్ బంధువుల వద్దకే వెళు తున్నాయని చెప్పుకొస్తున్నారు ..ఎవరా మట్కా కింగ్ మరో సంచికలో చూద్దాం .ఈ దందాపై కొత్తగూడెం డివిజన్ పోలిసు అధికారులు మట్కా జూదం రూపురేఖలు కనపడకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు .గట్టి నిఘాను ఏర్పాటు చేసి నిందుతులపై వెంటనే కేసులు నమోదు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# కళ్ళు మూసుకున్నారు



ఇందిరా కాలనీ గుట్ట సమీపంలో 10 ల సంఖ్యలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టిన స్పందించేవారు కరువయ్యారు. ఇందిరా కాలనీ, హమాలీ కాలనీ మధ్యలో ప్రధాన రహదారి పక్కనే 200 గజాల స్థలంలో మున్సిపాలిటీ స్థలాన్ని ఆక్రమించి దశాబ్దం క్రితం భారీ భవనం నిర్మించారు. ఇటీవల కాలంలో ఈ భవనం పక్క నుంచి డ్రైనేజీకి మున్సిపాలిటీ నిధులు మంజూరు చేసింది. అయితే డ్రైనేజీ కి అడ్డంగా ఉన్న భవనానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా డ్రైనేజీనే తాడిమల్లించి అడ్డుగా ఉన్న రహదారిని సిమెంట్ పైపులు వేయించి డ్రైనేజీని పక్కనే ఉన్న మరో డ్రైనేజీలోకి మళ్ళించారు. దీంతోపాటు సమీపంలోనే ఇటీవల మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు శిలాఫలకం వేసిన డ్రైనేజీ పక్కనే మున్సిపాలిటీ స్థలంలో ఓ గదిని నిర్మించి వ్యాపారం చేసుకునేందుకు సిద్ధం చేశారు. అయినా మునిసిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. డ్రైనేజీలు రహదారులు ఆక్రమించి నిర్మాణాలు జరుపుతున్న వారి పట్ల నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిస్తుండటంతో అక్రమ దారులకు ఆడింది ఆట పాడింది పాటగా మారిపోయింది. స్థానిక రాతి చెరువు కట్టను ఆక్రమించి పట్టణానికి చెందిన ఓ ప్రముఖ వ్యాపారి భారీ భవనాన్ని నిర్మించారు. స్థానికుల ఫిర్యాదుతో భవన ప్రహరీ గోడను మాత్రమే కూల్చివేసే అధికారులు భవనానికి వదిలివేశారు స్థానిక శ్రీనివాస కాలనీ నుంచి ములకలపల్లి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న రహదారి అక్రమణలకు గురవుతున్న రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. జిల్లా కలెక్టర్ ఈ ఆక్రమణలపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

# తనను గెలిపిస్తే ఇల్లందు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గం నుండి తనను గెలిపిస్తే ఇల్లందు ను సస్యశ్యామలం చేస్తానని మాజీ మంత్రి బలరాం నాయక్ స్పష్టం చేశారు.ఆదివారం నాడు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పోదెం వీరయ్య, ఎమ్మెల్యే కూనం కనకయ్య తో కలిసి పనిచేస్తానని, ప్రస్తుత ఎంపీ మాలోత్ కవిత నియోజకవర్గ అభివృద్ధి కోసం కనీసం తట్టెడు మట్టి కూడా పోయలేదని, ఏ మొహం పెట్టుకొని ఇల్లందు నియోజకవర్గంలో ఓట్లు అడుగుతుందని బలరాం నాయక్ ప్రశ్నించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల అనంతరం ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరితానని తన ఇంటికి వచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పుకోరని చెప్పినట్లు నాయక్ అన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీలో కొంత క్వాలిటీ తగ్గిందని, నర్సంపేట ప్రాంతంలోని మరో ఐరన్ వోర్ దగ్గర నుండి ఇరువ రాయిని తెప్పించి క్వాలిటీ పెంచితే సంబంధిత శాఖ బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పుతోందని ఆయన స్పష్టం చేశారు. త్వరలో టిఆర్ఎస్ పార్టీ నుండి 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారని వీరిలో మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా ఉన్నారని నాయక్ అన్నారు. ఇల్లందు కు ప్యాసింజర్ రైలు తెప్పించే ప్రయత్నం చేస్తామని,గుండాల ప్రాంతంలో కొత్త బొగ్గు గనులను ఏర్పాటుచేసి నిరుద్యోగ సమస్యను నిర్మూలిస్తారని అన్నారు. ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ బలరాం నాయక్ కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. గతంలో మంత్రిగా చేసిన బలరాం నాయక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నియోజకవర్గ వైపు కన్నెత్తి కూడా చూడలేదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్ అధ్యక్షతన వహించగా మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, టిపిసిసి మెంబర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, ఎస్కే జానీ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య, పిఎసిఎస్ బయ్యారం, ఇల్లందు అధ్యక్షులు మూల మధుకర్ రెడ్డి ,మెట్ల కృష్ణ, ఐ ఎన్ టీ యు సి సెంట్రల్ సెక్రెటరీ కొండూరు చిన్న,ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే. వెంకటేశ్వర్లు, ఏ బ్లాక్ అధ్యక్షులు ఎమ్మే జలీల్, కౌన్సిలర్లు వారా రవి, అంకపాక నవీన్ కుమార్, మొగిలి లక్ష్మి, పత్తి స్వప్న, కొక్కునాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు భోగా నంద కిషోర్ ,మేకల మల్లేష్ ,కమల్ కోరి, సుదర్శన్ కోరి, గూడవల్లి సతీష్, మాదారమ్మ, పార్టీ నాయకులు పింగళి నరేష్, బదుగు సాంబమూర్తి, అక్కిరాజు గణేష్, మేకల మల్లి బాబు యాదవ్, దల్ సింగ్, గూడా బాబురావు, మహిళా సంఘం అధ్యక్షుడు నాయకురాలు స్వరూప, మేదరి నిర్మల, చంచమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోరం ను సన్మానించిన చిరకాల మిత్రుడు చీకటి రవీందర్

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ను ఆయన చిరకాల మిత్రులైన చీకటి రవీందర్ పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ డైరెక్టర్ అక్కిరాజు గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల మల్లి బాబు, మడుగు సాంబమూర్తి, ఎంపీటీసీ మండల రాము, భూక్య రవీందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి పరీక్షలు షూరు

కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-నేటి నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు కావలసిన ఏర్పాట్లను పూర్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి ఎంతో ప్రతిష్టాత్మకమైన పరీక్షల్ని ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఇటీవల సమీక్ష నిర్వహించి జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సోమవారం నుండి ఏప్రిల్ 2 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. మొత్తం 12,341 మంది విద్యార్థులు కాగా అందులో 5900 మంది బాలురు, 6441 మంది బాలికలు పరీక్షకు హాజరు కానున్నారు. ఈ పరీక్షల నిర్వహణకు 303 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేసారు. ప్రశ్న పత్రాలు భద్రపరచడానికి 23 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. 73 మంది చీఫ్ సూపరెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు 73,720 మంది ఇన్విజిలేటర్లు, 5 ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు పర్యవేక్షణ చేయనున్నారు. పరీక్షల నిర్వహణలో అత్యంత అప్రమత్తంగా ఉండేందుకు, పటిష్ట నిఘా ఏర్పాటు చేసారు అధికారులు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. విద్యార్థినిలను తనిఖీ చేసేందుకు మహిళ కానిస్టేబుల్ లేదా మహిళ ఉపాధ్యాయురాలిని ఏర్పాటు చేశారు.అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. దగ్గరలోని ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని కలెక్టర్ అదేశాలున్నాయి. పరీక్ష కేంద్రాల్లోకి విద్యార్థులు, ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతించారు. మున్సిపల్ పంచాయతీ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మంచినీరు, పారిశుద్ధ్య కార్యక్రమం, మరుగుదొడ్ల నిర్వహణ తిరును పర్యవేక్షిస్తారు. దివ్యాంగులకు ప్రత్యేక రూములో కేటాయించారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్కు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా పరీక్ష పరీక్షలు నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు.



**-విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**

సోమవారం పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా శుభాకాంక్షలు తెలిపారు. సంవత్సర కాలం పాటు ఎంతో కృషి, పట్టుదలతో 10 తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని, విద్యార్థి దశకు ఎంతో కీలకమైనటువంటి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు. ఎలాంటి వత్తిడి, ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె సూచించారు.

-పరీక్ష రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి...

పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవడానికి అదనపు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యార్థులతో పాటు పర్యవేక్షణ అధికారులకు కూడా అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం ఉండేవిధంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య కేంద్రాలు, సురక్షిత మంచినీరు, నిరంతర విద్యుత్ సరఫరా తదితర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, విద్యార్థులంతా ఎలాంటి అక్రమాలకు, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా నిశ్చింతగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ తో ఉత్తీర్ణత సాధించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆకాంక్షించారు.

# ఉర్దూఘర్, షాది ఖానా యాజమాన్య కమిటీ అధ్యక్షులుగా నయీమ్ ఖురేషి ఎన్నిక

**– అభినందనలు తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణపరిధిలోని షాదిఖానా, ఉర్దూఘర్ యాజమాన్య, నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా నయీమ్ ఖురేషి ఎన్నికయ్యారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె పాషా ఆదివారం నయీమ్ ఖురేషితో పాటు నూతన కమిటీ నాయకులు మహమూద్ అహమ్మద్, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ ముఖిద్ సటే, ఎండి. ఖుక్షణాలకు పుష్పగుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఉర్దూఘర్, షాది ఖానా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని, పేద కుటుంబాలు శుభకార్యాలు జరుపుకునేందుకు అందుబాటులో ఉన్న షాది ఖానా అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతోందని దీన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పేద కుటుంబాలకు అందుబాటులో తేవాల్సిన బాధ్యత నూతన కమిటీపై ఉందన్నారు. జిల్లా కేంద్రానికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. నూతన అధ్యక్షులు నయీమ్ ఖురేషి మాట్లాడుతూ షాది ఖానా అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సహకారంతో అదే విధంగా సహా కమిటీ నాయకుల సహకారంతో షాదిఖానాలో సకల సౌకర్యాలు కల్పించి పేదలకు పూర్తిస్థాయిలో అందుబాటులో తెస్తామని తెలిపారు. శుభకార్యాలు జరుపుకునేందుకు కులమంతాలకతీతంగా పేదలకు షాది ఖానా ఉచితంగా అందిస్తామని తెలిపారు. సౌకర్యాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం, నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక దృష్టి సారించి నిధులు మంజూరు చేయాలని కోరారు. తమకు భాద్యతలు అప్పగించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హమీద్, రిస్కిన్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుబంధు విడుదల చేయాలి




బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–ప్రభుత్వం ఏర్పాటు చేసి వంద రోజులు దాటినా రైతుబంధు వేయలేదని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రైతులకు రైతుబంధు తమ ఖాతాల్లో జమచేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ నాయకులు డి.పున్నంచంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే సమస్యలు తీరుతాయని కొత్త ప్రభుత్వం తెచ్చుకుంటే రైతుల ఊసేలేదన్నారు. ఎకరం ఉన్నవారికే రైతుబంధు వేశారని, ఐదెకరాలు, పదెకరాలకు కాలయాపన చేస్తూ రైతుబంధు వేయలేదని ఆరోపించారు. బ్యాంకు అధికారులు మరోపక్క తీసుకున్న రుణం కట్టాలని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల వచ్చిన తుపానుతో నష్టపోయిన రైతులు రుణాలు కట్టే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ఏదేతై ఉందో హామీ నిలబెట్టుకోవాలని, రుణమాఫీ చేయాలన్నారు. సబ్సిడీ పరంగా ఎరువులు, వ్యవసాయ సామాగ్రి ఇవ్వాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకుంటే దశలవారీ పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను పరిశీలించిన డి యస్ పి సతీష్ కుమార్...




దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– పార్లమెంట్ ఎన్నికల జరుగునున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న క్రమంలో అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను ఆదివారం పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ పరిశీలించారు. మండల పరిధిలోని ఆంధ్ర రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలు అయినటువంటి అల్లిపల్లి, జలవాగు గ్రామాల సరిహద్దులలో పకడ్బందీగా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎటువంటి రాజకీయ అవాంఛనీయ కార్యక్రమాలకు పాల్పడకుండా చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి భారీ బందోబస్తు ను ఏర్పాటు చేశామని డీఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తో పాటు అశ్వరావుపేట సిఐ జితేందర్ రెడ్డి, స్థానిక ఎస్సై కిషోర్ కుమార్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

## ఓణీల వేడుకలో పాల్గొన్న యాదవ సంఘం మాజీ అధ్యక్షులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – మండల పరిధిలోని మారప్పగూడెం గ్రామంలో ఆదివారం జరిగిన పెనుబల్లి ప్రసాద్ శిరీష దంపతుల కుమార్తెలు వైష్ణవి మన్యశ్రీ, ఓణీల వేడుకలకు తెలంగాణ ఉద్యమ నాయకుడు, మండల యాదవ సంఘం మాజీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ క్రమంలో ఓణీలు వేడుక జరుపుకుంటున్న చిన్నారులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ క్రమంలోనే వేడుకలలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు.



## యలమందల పెళ్ళి వివాహ మహోత్సవానికి హాజరైన కోరం, దమ్మలపాటి.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు పట్టణంలోని ఐదో వార్డు కౌన్సిలర్ ఎలమందల వీణ వాసు కుమార్తె నవ్యరాణి వివాహ మహోత్సవానికి ఆదివారం వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే భానోత్ హరి ప్రియ, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు , నాలుగో వార్డ్ కౌన్సిలర్ ఆజాం, రెండో వార్డ్ కౌన్సిలర్ కటకం పద్మావతి, ఒకటో వార్డు కౌన్సిలర్ వార రవి, 17వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి కిరణ్ దంపతులు, 22వ వార్డు కౌన్సిలర్ అంకపాక నవీన్ టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, పట్టణ మున్నూరు రు కాపు అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు పింగళి నరేష్, లక్ష్మి ఈశ్వర్, ఎలమందల వాసు, కాంగ్రెస్ రాష్ట్ర టిపిసిసి సభ్యులు పట్టణ ప్రముఖ కూరగాయల వ్యాపారి జానీ సాబ్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– పదవ తరగతి విద్యార్థులు మీకు అభినందనలు అంటూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం 10 వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపారు. సంవత్సర కాలం పాటు ఎంతో కృషి, పట్టుదలతో 10 తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యారని, విద్యార్థి దశకు ఎంతో కీలకమైనటువంటి పరీక్షకు హాజరవుతున్న విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు అని ఆశీర్వదించారు. ఎలాంటి వత్తిడి, ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆమె సూచించారు.పరీక్ష రాసేనందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని తెలిపారు.పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవడానికి అదనపు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, విద్యార్థులతో పాటు పర్యవేక్షణ అధికారులకు కూడా అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం ఉండేవిధంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని పేర్కొన్నారు. అత్యవసర వైద్య కేంద్రాలు,సురక్షిత మంచినీరు, నిరంతర విద్యుత్ సరఫరా తదితర అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, మీరందరూ ఎలాంటి అక్రమాలకు,మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా నిశ్చింతగా పరీక్షలు రాసి మంచి గ్రేడింగ్ తో ఉత్తీర్ణత సాధించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కలెక్టర్ అలా ఆకాంక్షించారు.

## ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టు ఏర్పాటు



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)–పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ లో ఆదివారం రెవెన్యూ అధికారులు చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. ఎన్నికల నేపథ్యంలో డబ్బు, మద్యం అక్రమంగా సరఫరా కాకుండా నిరోధించేందుకు ఈ చెక్ పోస్టును ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ ముజాహిద్ తెలిపారు. అదేవిధంగా సరిహద్దు ప్రాంతం కావడంతో చత్తీస్గఢ్, ఆంధ్రా నుంచి అక్రమంగా మద్యం, నగదు తరలకుండా ఉండేందుకు చెక్ పోస్టు ఏర్పాటు చేశామని, నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు నర్సింహారావు, ముత్తయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం ఎల్ ఏ జారే ఆదినారాయణ కు వినతుల వెల్లువ క్యాంప్ ఆఫీస్ లో జన సందోహం

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) మండల పరిధిలోని గండగులుపల్లి గ్రామంలో అశ్వారావుపేట నియోజక శాసనసభ్యులు జారే ఆదినారాయణ క్యాంప్ ఆఫీసులో ఆదివారం పలు సమస్యల వినతులతో ప్రజలు క్యాంప్ ఆఫీస్ లో కిక్కిరిశారు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ప్రజలు గ్రామ సమస్యలు కుటుంబ సమస్యల వినతలతో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు మెమొరండాలు సమర్పించారు సమస్యల పరిష్కారానికి క్యాంప్ ఆఫీస్ కి చేరుకున్న ప్రజలతో సమన్వయంతో సమస్యలు వింటూ సమస్యలు పరిష్కారానికి సూచనలు చేస్తూ, పరిష్కరానికి కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు ఎటువంటి సమస్యలు వచ్చినా ప్రజలు ధైర్యం కోల్పోవద్దని భరోసా కల్పిస్తూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ భుజం తట్టి అభయం ఇస్తున్నారు ప్రజా జన సందోహం నడుమ ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు వేస్తూ పలు శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యను అప్పటికప్పుడే పరిష్కరించడం ప్రజలలో మనోధైర్యాన్ని నింపుతోంది ఎన్నికల సమయంలో ప్రజాక్షేత్రంలో ఏవైతే వాగ్దానాలు చేశారో వాటికి కట్టుబడి ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ముందుంటున్నారు.



# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

**-టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. చావా.రవి**




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులకు సాధారణ టెట్ కాకుండా,ప్రత్యేకంగా టెట్ నిర్వహించాలని తెలంగాణ రాష్ట్రం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా. రవి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఎస్ యూటిఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బి . కిషోర్ సింగ్ అధ్యక్షతన కొత్తగూడెం టీచర్స్ భవన్ లో జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చావా.రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు టెట్ లేని కారణంగా ఆగిపోయాయని, ఇన్ సర్వీస్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సాధారణ టెట్ రాయడం వయసు రిత్యా , ఇబ్బందులు ఉన్న పరిస్థితుల్లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా టెట్ నిర్వహించి, ఉత్తీర్ణులైన వారికి ప్రమోషన్ ద్వారా అర్హత కలిగిన పోస్టులలో భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయ ప్రమోషన్లు లేక అనేక స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దీనివల్ల విద్యారంగం తీవ్రంగా నష్టపోతారని దీన్ని నివారించుటకు ప్రత్యేక టెట్ నిర్వహించాలని కోరారు.అదేవిధంగా రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ డీఏ లను వెంటనే మంజూరు చేయాలని, ట్రెజరీలలో పెండింగ్ బిల్లులను చెల్లించాలన్నారు.జడ్పీ జి.పి.ఎఫ్, టి.యస్ జి.యల్.ఐ మొదలగు చెల్లింపులను చెల్లించాలని, పదో తరగతి పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని,విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలిగించకుండా ఏర్పాటు చేయాలని కోరారు.రాష్ట్రంలోని ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని నిలిచిపోయిన ఎస్ జి టి ఉపాధ్యాయుల బదిలీలను వేసవి సెలవుల్లో చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యకలాపాల నివేదికలను కర్తవ్యాలను వివరించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయ సమస్యలపై తీర్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో టిఎస్ యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యన్.కృష్ణ, ఉపాధ్యక్షులు వి.వరలక్ష్మి బి.మురళీమోహన్, కోశాధికారి, యస్.వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్సులు ఎం వెంకటేశ్వర్లు జయరాజు, టి. శ్రీనివాస్, ఎం. కృష్ణారావు ఆర్. రమేష్ కుమార్, బి. రాము, ఎస్. విజయ్ కుమార్, కే.గంగాధర్, ఎం. రాజయ్య ,ఎం. రాజేశ్వరరావు,ఎస్ కే.యాకూబ్ పాష, రెసిడెన్షియల్ స్కూల్ బాధ్యులు శాంసన్, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి రద్దు



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ పియాంక అల తెలిపారు. జిల్లా యంత్రాంగం లోక్ సభ ఎన్నికల విధుల నిర్వహణలో భాగస్వాములైనందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తునట్లు ఆమె తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసేంత వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఫిర్యాదులు అందచేసేందుకు కలెక్టరేట్ కు రావొద్దని ఆమె పేర్కొన్నారు.

## నేడు శ్రీరామనవమి ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం

**-కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- భద్రాచలంలో ఏప్రిల్ 17న జరిగే శ్రీరామనవమి మరియు పట్టాభిషేకం ఏర్పాట్లపై కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా సోమవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులందరూ సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.

## పెద్దమ్మతల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు



పాల్వంచ రురల్ ,సూర్య (మేజర్ న్యూస్ )- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలసిన కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించి.అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను,చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి జి.సుదర్శన్ , దేవస్థాన ధర్మకర్తలమండలి అధ్యక్షులు మహిపతి రామలింగం , సభ్యులు గంధం.వెంగళరావు, సంకా వెంకటరామారావు లు భక్తులకు అవసర ఏర్పాట్లు తదితర ఏర్పాట్లను పర్యవేక్షించినారు.



# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

**-జిల్లా వ్యాప్తంగా 3,36,784 కేసులు పరిష్కారం**




కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ , చైర్మన్ , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆదేశాల ప్రకారం శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్లో జిల్లా వ్యాప్తంగా 336784 కేసులకు పరిష్కారం లభించిందని, బాధితులకు రూ. నాలుగు కోట్ల 75 లక్షలకు పరిహారాన్ని చెల్లించినట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ జి. భానుమతి తెలిపారు. ఇందులో కుటుంబ ఘర్షణ కేసులు, చెక్ బౌన్స్ కేసులు,ఎస్టీసీ, ఫ్రీలిటిగేషన్ కేసులు, ఎక్సైజ్ కేసులు, సీసీ ఐపీసీ కేసులు, క్రిమినల్ కేసులు, ఉన్నాయని తెలిపారు.అదే విధంగా జాతీయ లోక్ అదాలత్తో 18 సివిల్ కేసులు, 3746 క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ చాలన్ కేసులు 333002, ప్రీ లిటిగేషన్ కేసులలో బ్యాంకు 4, 12 మనీ మరియు మ్యాట్రిమోనియల్ కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. వివిధ న్యాయస్థానాల్లో 10 లోక్ అదాలత్ బెంచీలు ఏర్పాటు చేసి కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో మోటరు వాహన ప్రమాదంలో 77 లక్షల 80 వెల రూపాయలకు లక్షల నష్ట పరిహారం చెల్లించేల ఇన్సూరెన్స్ కంపెనీలకు లోక్ అదాలత్ ఆదేశాలిచ్చింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పలు కోర్టుల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ జరిగింది. జిల్లావ్యాప్తంగ మొత్తం 336784 కేసులను పరిష్కరించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.రామారావు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఏ.సుచరిత రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.సాయి , మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. శివ నాయక్, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్ రావు,బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రావిలాల రామారావు, లక్కీనేని సత్యనారాయణ, జివికే మనోహర్ రావు , కాసాని రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ కోర్టులలో ఇంకా కేసు పరిష్కారం అవుతున్నాయి



## టీఎస్ పిఏఎస్, ఎల్ఎస్ సిఎస్ జిల్లా ఉద్యోగుల కమిటీ ఎన్నిక



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బూర్గంపాడుసంఘ కార్యాలయంలో జిల్లా పీఏసీఎస్,ఎల్ఎస్సీఎస్ ఉద్యోగులు సమావేశమై జిల్లా ఉద్యోగుల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులు ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కొనసాగిస్తూ తీర్మానం చేశారు. నూతన సంఘం జిల్లా అధ్యక్షునిగా లంకా నర్సింహారావు,ఉపాధ్యక్షులుగా పొన్నోజు ప్రేమాచారి, ప్రధాన కార్యదర్శిగా సున్నం వెంకటేశ్వర్లు, గౌరవసలహాదారులుగా సయ్యద్ జిలాని, కోశాధికారిగా నడికట్టు వెంకటరమాణారెడ్డి, కార్యదర్శిగా కొమ్మూరి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శిగా తడికమళ్ల జ్ఞానదాస్, కార్యవర్గసభ్యులుగా 12 మందిని ఎన్నుకున్నారు.

## గూడెం బార్ ఎలక్షన్ అధికారిగా 'గణేష్ బాబు



కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బార్ అసోసియేషన్ ఎన్నికలు జరగాలని బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ.నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఎన్నికల లిస్టు ఖరారు అయినది. కొత్తగూడెం బార్ ఎలక్షన్ ఆఫీసర్ గా పలివెల గణేష్ బాబును నియమించారు. అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి, లైబ్రరీ కార్యదర్శి , ఆటల సాంస్కృతిక కార్యదర్శి, మహిళా రిప్రజెంటేటివ్ పదవులకు నామినేషన్లు మార్చి 18 నుండి 21 వరకు దాఖలు చేయవలెనని,మార్చి 22న సాయంత్రం నాలుగు గంటల వరకు ఉపసంహరణ 5 గంటలకు, ఫైనల్ లిస్టు ప్రకటించెదరని మార్చి 28 10:30 గంటల నుండి మూడు గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని, లెక్కింపు తదుపరి ఫలితాలు తెలియపరుస్తామని ఎన్నికల అధికారి పలివెల గణేష్ బాబు తెలిపారు.

## చెక్ పోస్ట్‌ల వద్ద విస్తృత తనిఖీలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్



**ఖమ్మం, సూర్య బ్యూరో మార్చి 17:** చెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తణిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్, ఆదివారం పోలీసు కమీషనర్ సునీల్ దత్ తో కలిసి ఇల్లందు రోడ్, ఎన్ఎస్పి కెనాల్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది విధులు నిర్వహణ, ఎన్ని వాహనాలు తనిఖీ చేసింది అడిగి తెలుసుకున్నారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. నగదు, మద్యం రవాణా నియంత్రించాలన్నారు. సిసి కెమెరా ల ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీ సంబంధించి రిజిష్టర్‌ను నిర్వహించాలన్నారు. ప్రతి చెక్ పోస్ట్ లో వీడియోగ్రఫీ కి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అప్రమత్తంగా వుంటూ, 24 గంటల పటిష్ట నిఘా పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి, ఖమ్మం అర్బన్ తహశీల్దారు సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దంపతులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానందులు పర్యటించారు. పల్లి గ్రామానికి చెందిన బొర్రా మోహన్ రావు రాధ కుమార్తె చిరంజీవి బొర్రా వైష్ణవి ఓణీల అలంకరణ, కుమారుడు చిరంజీవి బద్రీనాథ్ పంచెల వేడుకలకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మట్ట అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భావనఝురి పుస్తకావిష్కరణ

**ఖమ్మం,సూర్య (మేజర్, న్యూస్):** ఉపాధ్యాయులు, కవి, రచయిత పొత్తూరి సీతారామరావు రచించిన భావనా ఝురి పుస్తకావిష్కరణ ఖమ్మం గాంధీ చౌక్ లోని సూర్యా ప్లాజా లో ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ పుస్తకాన్ని ప్రముఖ కవి దర్భశయనం శ్రీనివాసాచార్య ఆవిష్కరించారు.తొలి ప్రతిని సీతారామారావు మాతృమూర్తి కి అందించారు. డాక్టర్ కొల్లు వెంకటేశ్వర రావు అధ్యక్షత న జరిగిన ఈ సభలో తులసి రామానుజాచార్యులు పుస్తకాన్ని పరిచయం చేశారు. తండ్రి పొత్తూరి సుబ్బారావు వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సీతారామారావు తన పుస్తకంలో కష్ట జీవుల గురించి కవిత్వీకరించారని అన్నారు. మొత్తం 33 కవితలు సమకాలీన సమస్యలపై రాసినట్లుగా ఉన్నాయన్నారు. అన్నీ సమాజానికి ఉపయోగపడేవిగా ఉన్నాయన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు, కన్నెగంటి వెంకటయ్య, జీవన్, ఎస్వీ ఆర్ పురుషోత్తమ రావు మాట్లాడారు. షఫీ సయ్యద్ వేదిక మీదకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీతారామారావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కోంద్రు బ్రహ్మం, సుజాత, సుచరిత, కృష్ణ నాగేశ్వరరావు, శ్యామ్, నామా పురుషోత్తం, లెనిన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నేటి వెంకన్నకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శ











- కాచిరాజు గూడెంలో మసీదు సందర్శన
- రెడ్డి పల్లి లో నూతన జంటకు ఆశీర్వాదం

**ఖమ్మం రూరల్:** ఇటీవల అస్వస్తతకు గురైన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కన్నేటి వెంకన్న ను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి మంగళవారం మంగళ గూడెం గ్రామంలోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఏమీ కాదని ధైర్యం చెప్పారు. అక్కడే పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి..యోగ క్షేమాలు తెలుసుకున్నారు. అంతకు ముందు కాచిరాజుగూడెం లో నూతన మసీదును సందర్శించారు. అక్కడి ముస్లిం లతో మాట్లాడారు. ఉపవాస దీక్ష విజయవంతం గా పూర్తి కావాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత రెడ్డి పల్లి లో తిప్పిరెడ్డి రామకృష్ణా రెడ్డి కుమారుడు అన్వేష్ రెడ్డి రిసెప్షన్ కు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఆ తర్వత పలు శుభకార్యాలకు హాజరై..దీవించారు.

## బైక్ పై తిరుగుతూ.. ఇళ్లకు వెళ్లి ఓదారుస్తూ
## కొనసాగిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

**సూర్య ఖమ్మం రూరల్ న్యూస్ :** ద్విచక్ర వాహనం పై తిరుగుతూ..ఎం.వీ. పాలెం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం పర్యటించారు. అందరినీ పలకరిస్తూ.. యోగ క్షేమాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఇటీవల మృతిచెందిన వారి ఇళ్లకు వెళ్లి..కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం కాచిరాజు గూడెం, కస్నా తండా, తనగంపాడు, గూడూరు పాడు.. గ్రామాల్లో పర్యటించారు.



## తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపిన రాయల







**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్‌గా రాయల నాగేశ్వరరావును నియమించినందుకు అఖిల బారత కాంగ్రెస్ పార్టీ అదినాయకత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లకు జిల్లా కాంగ్రెస్ నాయకత్వానికి హృదయపూర్వక దన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ గా తనను నియమించడంతో హైదరాబాద్ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు తుమ్మల నాగేశ్వరరావుని, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని రాయల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి, తనకు పదవి వచ్చేందుకు సహకరించేందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తన నియామకంపట్ల ఫోన్ న్ ద్వారా సోషల్ మీడియా ద్వారా వివిదమాధ్యమాలలో శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ శ్రేణులకు మిత్రులకు , శ్రేయోభిలాషులకు మీడియా మిత్రులకు హృదయపూర్వక దన్యవాదాలు తెలిపారు.

## వైరాలో"మహాలక్ష్మి"అమ్మవారి21 వ వార్షికోత్సవం

### అన్నదాన కార్యక్రమం

**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ వేచి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి 21వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారము మహా అన్నదానము హెూమము ప్రత్యేక పూజలు పెద్ద ఎత్తున ప్రజల పాల్గొని అన్నదానాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలోని అన్నదానాన్ని ప్రారంభించిన వారు వైరా మున్సిపల్ చైర్మన్ జైపాల్ మరియు రెండో వార్డు కౌన్సిలర్ భక్తులకు గీత శ్రీనివాస్ ఆలయ కమిటీ చైర్మన్ ఓర్ శ్రీనివాస్ రావు బండారి తిరుపతిరావు వల్ల కొండలు నంబూరి రామారావు ఓట్స్ నారాయణ నాగరాజు వేముల కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.





# శుభకార్యాలకు హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి17)సూర్యతండా గ్రామంలో ఆదివారం వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి ఉపాధ్యక్షులు పగడాల మంజుల,సింగరేణి మండల ఎస్సై రాజా రామ్,. సూర్య తండా గ్రామస్తులు చందావత్ హరిదాస్ బుజ్జి దంపతుల కుమార్తె అయిన దివ్య వివాహము వంశీ కృష్ణతో ఆదివారం జరిగిన వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పార్వతి మాజీ ఎంపీపీ పద్మావతి,రామదాస్ మాజీ సర్పంచ్ బద్రునాయక్,వినోద్,శంకర్,రవి, భీముడు, వీరన్న, హరికృష్ణ అమృత నాయక్ హరిదాసు దంపతులు పోలీస్ స్టేషన్ సిబ్బంది పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,అనంతరం రేలకాయలపల్లి జైత్రం తండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



ధారావత్ రమేష్ సరోజ దంపతుల పిల్లలు రజిత,ప్రవళికల చెవులు కుట్టు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో జైత్రాంతండా పార్టీ నాయకులు లక్ష్మణ్ ధరావత్ నరేష్, స్వరూప, సరోజ, రవి, శోభన్, మంగీలాల్, నాగులు, ఆదినారాయణ, పొక్కిలి శీను, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

**– జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం, (సూర్య బ్యూరో) :** లోక్ సభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున, ఎన్నికల విధుల్లో జిల్లా అధికారులు, సిబ్బంది నిమగ్నమైనందున ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికలు నిర్వహణలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికముగా రద్దు చేయడం జరిగిందని, ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఆర్డీఓ గణేష్**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** రాబోయే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బోనకల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సరిహద్దు భద్రత చెక్ పోస్ట్ ను ఖమ్మం అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డిఓ గణేష్ లు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. చెక్ పోస్ట్ దగ్గర పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీ చేసే సమయంలో రేడియం జాకెట్స్ వేసుకోవాలని, టార్చ్ లైట్స్ వినియోగించాలని, ప్రధాన రహదారిపై బారికేట్స్ ఉపయోగించి వాహనాల తనిఖీ నిర్వహించాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించి వాటి వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. డబ్బు, మద్యం, బంగారం తదితర విలువైన వస్తువులు రవాణా జరగకుండా నిఘా ఉంచాలన్నారు. చెక్ పోస్ట్ వద్ద ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని అధికారులను అడిగి తెలుసుకుని అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పున్నం చందర్, ఎస్సై మధుబాబు, ఏఎస్ఐ బాలస్వామి, గిర్దావర్ గుగులోతు లక్ష్మణ్, పంచాయతీ కార్యదర్శులు దామాల. కిరణ్, అశోక్ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మలను కలిసిన రాయల

**శభాష్ రాయల మంత్రి తుమ్మల**



**కూసుమంచి సూర్య మేజన్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైద్రాబాద్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాయల నాగేశ్వరరావు ,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను హైద్రాబాద్ లో తన చాంబర్లో కలసి, వారికి పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం మంత్రి తుమ్మల,రాయలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల మున్నూరుకాపు నాయకులు అడప సత్యనారాయణ మృతి

**నివాళ్లు అర్పించిన నాయకులు**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మార్చి17) మండలంలోని ఎర్రబోడుకు చెందిన మున్నూరుకాపు నాయకులు అడప సత్యనారాయణ(65) శనివారం రాత్రి మృతి చెందారు.కొంత కాలంగ అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృట చెందారు.ఆయన మృతదేహాన్ని ప్రముఖ న్యాయవాధి నర్సింగ్ శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వజ్జా రామారావు,సీపీఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర,నాయకులు కాటేపల్లి నవీన్, బీఆర్ఎస్ నాయకులు అడప పుల్లారావు,కడియాల రాజు, కాంగ్రెస్ నాయకులు దమ్మాలపాటి ప్రసాద్, కడియాల సుధాకర్ లు సందర్శించి నివాళ్లు అర్పించారు. అడప సత్యనారాయణ గ్రామంలో అక్షరాస్యత పెంచటానికి రాత్రు బడులు నిర్వహించారు. గ్రామాభివృద్ధి అయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్షులు గమిడి నర్సింహరావు, పొట్లకాయల సత్యనారాయణ,అడపా రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం భద్రాద్రి జిల్లాల సేవాలాల్ క్రికెట్ కప్

**సింగరేణి సేవాలాల్ క్రికెట్ మొదటి బహుమతి**

**సింగరేణి(కారేపల్లి మార్చి17) :** మండల సేవాలాల్ క్రికెట్ కప్ ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం రెండు జిల్లాల ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన, సేవాలాల్ క్రికెట్ కప్పును మొదటి బహుమతిని గెలుచుకొని 50వేల రూపాయలు కప్పును కైవసం చేసుకున్న సింగరేణి మండలం గోరు బంజారా క్రికెట్ క్లబ్ సింగరేణి టీం యొక్క బహుమతిని గెలుచుకోవడం జరిగిందని ఆ టీం కెప్టెన్ టీం సభ్యులు తెలియజేశారు. మండల సేవాలాల్ క్రికెట్ కప్పు గెలుచుకున్నందుకు మండల ప్రజలు



హర్షిస్తున్నారు.వారిని గోరు బంజారా ముద్దుబిడ్డలను అభినందిస్తున్నారు

# పదోతరగతి వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి




**సింగరేణి(కారేపల్లి మార్చి17 ):** నేటి నుంచి జరగనున్న పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.సోమవారం నుండి ప్రారంభం కానున్న పరీక్షలకు మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలలు, 3 ప్రవేటు పాఠశాలలకు చెందిన 539 మంది విద్యార్థులు పదోతరగతి పబ్లిక్ పరీక్షలు రాయనున్నారు.వీరిలో తెలుగుమీడియ 247 మంది ఇంగ్లీషు మీడియం విద్యార్థులు 292 మంది పరీక్షలు రాయనున్నారు.మండలంలో మూడు పరీక్షా కేంద్రాలను కారేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్,కారేపల్లి మోడల్ స్కూల్, కోమట్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలో ఏర్పాటు చేశారు.అధికంగా తెలంగాణ మోడల్ స్కూల్ నుంచి 97 మంది,ఎస్టీ గురుకులం నుండి 74 మంది, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 60, గేటుకారేపల్లి ఆశ్రమ పాఠశా నుంచి 50 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరికి పరీక్ష కేంద్రాలలో సిటింగ్, త్రాగునీరు,వైద్య సేవలను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో జయరాజ్ తెలిపారు.



# ముఖ్వా విజయ్ బాబుకి అభినందనల వెల్లువ

**కాంగ్రెస్ పార్టీ నాయకులు , ముఖ్వా అభిమానుల సంబరాలు**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన మాజీ డిసిసిబి చైర్మన్ ముఖ్వ విజయబాబుకు అభినందన వెల్లువలు విరిసాయి. తెలంగాణ రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా ముఖ్వా విజయ్ బాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా సత్తుపల్లి సుభాష్ చంద్రబోస్ రింగ్ సెంటర్ వద్ద ముఖ్వ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గంలోని పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ తోట సుజల రాణి, కాంగ్రెస్ నాయకులు వేణు, బోసు, ఈడుపుగంటి రామకృష్ణ, నాగళ్ళ ప్రసాద్, తోట గణేష్, నాగరాజు, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు. పాల్గొన్నారు.

# రాగమయి @ సెంచరీ

**ఎంబిబిఎస్ నుండి ఎమ్మెల్యేగా**
**స్టెతస్కోప్ నుంచి అధ్యక్షా వైపు**
**విద్యావంతురాలే పాలకురాలై**





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్యంలో బుల్లెట్ కంటే బ్యాలెట్ గొప్పదని మరోసారి నిరూపించారు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు.ఓటుకు నోటును ప్రయోగించిన,పారిశ్రామికవేత్తలు ప్రలోభాలకు గురిచేసిన ఎన్నో ఏళ్లుగా సేవ చేస్తూ తమనే నమ్ముకున్న కుటుంబాన్ని గెలిపించుకున్నారు.ఆశయంతో ఉన్నవారికి అధికారం అప్పజెప్పితే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపెడతారు అన్న మాటను సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు నమ్మి చేయి చేయి కలిపి చేతి గుర్తును గద్దెనెక్కించారు. కష్టమొస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి నుంచి నేరుగా వెళ్ళి తమ గోడును చెప్పుకునే స్వేచ్ఛకు అండగా నిలిచారు.మేము పాలకులం కాదు ప్రజా సేవకులు అని లక్షలాదిమంది ప్రజల హర్షధ్వానాల మధ్య బాధ్యతలు చేపట్టిన రాగమయి దయానంద్ నేటికి 100వ రోజు.ఆమె చెప్పిన విధంగానే ఒక్కరోజు కూడా విరామం లేకుండా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ముందుకు సాగుతున్నారు.ప్రజాసేవే లక్ష్యంగా జీవనం సాగిస్తున్న భర్త దయానంద్ ఆశయాలకు అనుగుణంగా ఆశయ సాధకురాలై గృహిణిగా మహిళల మనసుల్లో పదిలమైన స్థానాన్ని ఏర్పరచుకుంది.ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలి అసెంబ్లీ సమావేశాలలోనే సింగరేణి సమస్యలపై గళమెత్తింది.తొలిసారి ప్రసంగంలోనే నియోజకవర్గము నుంచి ప్రాతి నిధ్యం వహించిన రాజకీయ హేమాహెమిలు చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ అందరి మన్ననలను పొందింది. ఇచ్చిన మాటకు అనుగుణంగా సింగరేణిలో లోకల్ యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యం కల్పించడమే కాకుండా నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని గర్జించి నిరుద్యోగుల మోములో ఆనందాన్ని నింపింది.సింగరేణి నిధులు నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే కేటాయించాలని,త్రాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సమస్యను అసెంబ్లీ సాక్షిగా ప్రశ్నించింది. సింగరేణి లోడింగ్ పాయింట్ కిష్టారం గ్రామం వద్ద 300 కుటుంబాలు ఎదుర్కొంటున్న పొల్యూషన్ సమస్యకు సింగరేణి నిధులతో వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించి వైద్య సేవలు అందించాలని వైద్యురాలిగా కోరింది.విద్యావంతురాలిగా ఏమాత్రం సమయం కుదిరిన పాఠశాలలను తనిఖీ చేస్తూ బావి భారత పౌరులకు విద్య యొక్క గొప్పతనాన్ని వివరిస్తుంది. పాఠశాలలో ఉన్న మౌలిక వసుతులను పరిశీలిస్తుంది.ఎంత బిజీ షెడ్యూల్ ఉన్న అనారోగ్యంతో తన చెంతకు వచ్చిన రోగులకు వైద్యం అందించడమే కాకుండా అవసరమైతే సర్జరీలు కూడా చేస్తూ నియోజకవర్గ ప్రజల మన్ననలను పొందుతుంది. తన వందరోజుల పాలనలో నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 130 కోట్ల రూపాయలను తీసుకువచ్చి విద్యావంతురాలు పాలకురాలైతే ఏ విధంగా ఉంటుందో రాజకీయ ప్రత్యర్థులకు రుచి చూపిస్తూ శభాష్ అనిపించుకుంటుంది.

# సాధారణ లోకసభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి పి గౌతమ్**




**ఖమ్మం, సూర్య బ్యూరో మార్చి 17:** భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ లోకసభ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ కోరారు. ఆదివారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి జిల్లాలో సాధారణ లోకసభ ఎన్నికల నిర్వహణపై పాత్రికేయులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ లోకసభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 న నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఖమ్మం, పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఓటరు జాబితా ప్రకారం 15 మార్చి నాటికి 16 లక్షల 23 వేల 814 మంది ఓటర్లు, 886 మంది సర్వీస్ ఓటర్లు, 222 ఎన్ఆర్ఐ ఓటర్లు ఉన్నారని ఆయన అన్నారు. ఇందులో 10318 మంది 85 సంవత్సరాల వయస్సుకు పైబడిన వారు, 30389 మంది దివ్యా%శీ%గులు ఉన్నట్లు ఆయన తెలిపారు. వీరిలో కావాల్సిన వారికి ఫారం-12డి ద్వారా హెూం ఓటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 1083 లోకేషన్లలో, 1896 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. బఫర్, రిజర్వ్ బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన శనివారం నాటి నుండే జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందన్నారు. మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం సువిధ యాప్ ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి., సర్వేలెన్స్ బృందాలను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ. కమిటీ, వ్యయ పర్యవేక్షణ, తదితర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన



నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. నూతన జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదులు స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు, సి -విజిల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హెూర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ స్థలాల్లో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని, ఈ అంశాన్ని అన్ని ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు సమాచారం అందించామని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల వరకు దరఖాస్తు చేసిన వారందరికీ ఎపిక్ కార్డులు అందజేశామని, 35837 ఎపిక్ కార్డులు పంపిణీ కి పోస్టల్ శాఖకు అందజేసినట్లు, 41013 ఎపిక్ కార్డులు ముద్రణకు వెండర్ దగ్గర ఉన్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 27 ఎంసిసి టీములు, 141 సెక్టార్ అధికారుల ను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. 50 వేల పైబడి నగదు కు ఆధారాలు వెంట వుండాలన్నారు. పెట్రోల్ బంక్, జ్యూవెల్లరీ, షాపింగ్ మాల్ నుండి ప్రతిరోజూ నగదు తరలింపు, బ్యాంక్ డిపాజిట్ వివరాలు, డబ్బు రవాణా చేసే ఏజెంట్ వివరాలు అందజేస్తే, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లాలో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ట్రైనీ ఐపీఎస్ మౌనిక, జెడ్పి సిఇఓ వినోద్, డిపిఆర్ఓ ఎం.ఏ. గౌస్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, బిజెపి పార్టీ ప్రతినిధి గంటేల విద్యాసాగర్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధులు స్వర్ణ సుబ్బారావు, పసుమర్తి శ్రీనివాసరావు, సిపిఎం పార్టీ ప్రతినిధి ప్రకాష్, టిడిపి పార్టీ ప్రతినిధి రాజేశ్వరి, పాత్రికేయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మాదిగలకు 12% రిజర్వేషన్ సాధనే లక్ష్యం

**- దళితులు అందర్నీ ఏకం చేసి ఉద్యమిస్తాం...**
**-బీజేపీ కి ఓటేస్తే నష్ట పోతాం...**
**-మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా. పిడమర్తి రవి..**






అశ్వాపురం, సూర్య ( మేజర్ న్యూస్)-తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు పన్నెండు శాతం రిజ్వేషన్లను అందించే వరకు విశ్రమించేది లేదని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా పిడమర్తి రవి అన్నారు....ఆదివారం మండల కేంద్రంలో జరిగిన మహబూబాబాద్ పార్లమెంట్ పరిధి లో మాదిగల మహా సమ్మేళనం కార్యక్రమం మాదిగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు...2014 జనాభా లెక్కల ప్రకారం రిజ్వేషన్లు కేటాయిస్తే అప్పటికి,ఇప్పటికీ మాదిగ జనాభా పెరుగదలలో పెను మార్పులు చోటు చేసుకున్నాయన్నారు..అయితే ప్రభుత్వం కుల గణన చేపడుతుందని అదే లెక్కల ప్రకారం రిజ్వేషన్లను కేటాయించాలని తద్వారా మాదిగలకు మేలు జరుగుతుదన్నారు..ప్రధాని నరేంద్ర మోడీ రామ మందిరం చేపట్టి ఓట్లు అడుగుతున్నారని అదే విధంగా మాదిగలకు వర్గీకరణ చేపట్టిన తర్వాతనే ఓట్లు అడగలన్నారు...ప్రజలు బీజేపీ కి ఓట్లు వేస్తే తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు..కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హైద్రాబాద్ లో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో వర్గీకరణ తమ వల్లే అవుతుందని ఒక మాట విసిరేసి కమిటీల పేరుతో కాల యాపన చేయడం ఏంటని ఆయన ప్రశ్నించారు.. బీజేపీ ప్రభుత్వం మరో మారు మాదిగలను మోసం చేసి ఓట్లు అడిగేందుకు ప్రయత్నించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు...మాదిగలు చైతన్య వంతంగా బీజేపీ కి ఓట్లు వేయకుండా మాదిగ మేధావులు, విద్యా వంతులు,ఓటర్లను ఓట్లు వేయకుండా చూడాలన్నారు..అలాగే రానున్న రోజుల్లో మాదిగలను అందర్నీ ఏకం చేసి మరిన్నీ ఉద్యమాలు చేపడతామని అన్నారు.

**-నా...జీవితం మాదిగలకు అంకితం.**

విద్యార్థి దశ నుంచే మాదిగల హక్కుల కోసం వారి అభివృద్ధి కోసమే తను పోరాడానని ఆ నేపథ్యంలోనే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయుకుడిగా నాయకత్వం వహించానన్నారు.. ఈ సందర్భంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి కేసిఆర్ తో సమానంగా ఉద్యమాన్ని నడిపి అనేక కేసులు నమోదు అయ్యాయి అని అన్నారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నాతో పాటు ఎంతో మంది సహచర విద్యార్థులు ఉద్యమంలో పాల్గొని రాష్ట్ర సాధనకు దోహద పడ్డారు అన్నారు...జాతి కోసం అహర్నిశలు కష్టపడుతూ.. ఏ పదవి ఆశించకుండా పని చేస్తున్నానని ఆయన తెలిపారు.. ఈ నేపధ్యంలోనే గత కొంత కాలంగా మరోమారు మాదిగ సమాజాన్ని మేల్కొలిపెందుకు తిరుగుతున్నాను అన్నారు...త్వరలో సంగారెడ్డి లో మాదిగల రిజ్వేషన్ల సాధనకై పెద్ద ఎత్తున సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు... ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి దీరన్,మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మిరియాల నరసింహారావు,మాదిగ సంఘం సీనియర్ నాయకుడు సొంపల్లి తిరుపతి, ఎమ్ జే ఎఫ్ డివిజన్ అధ్యక్షులు కోడారి వెంకటేశ్వర్లు, గద్దల గౌతమ్, భానుప్రసాద్, చందూ, పొడుతురి ప్రసాద్,చుంచు ప్రదీప్,దేవమని, చెరుకుపల్లి దుర్గారావు,గొల్లపల్లి నరేష్, రాజశేఖర్,శ్రీను తదతరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షునిగా శేఖర్ రావు ఎన్నిక






టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణా రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘము ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షుని ఎన్నిక జరిగింది. జిల్లా అధ్యక్షునిగా టేకులపల్లి మండలం తడికలపూడి రేషన్ దుకాణం డీలర్ ఊకె శేఖర్ రావు మూడోసారి మళ్ళీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇదివరికి రెండు సార్లు జిల్లా అధ్యక్షులు గా పని చేసిన ఊకే శేఖర్ రావు గారు మూడో సారి కూడా ఏకగ్రీవం కావడం విశేషం.ఈ కార్యక్రమం లో ఎన్నికల అధికారి గా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.వెంకట నారాయణ, ములుగు జిల్లా అధ్యక్షులు జె.రవి, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్య రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని డీలర్లు పాల్గొన్నారు. శేఖర్ రావు ఎన్నిక పట్ల మండల డీలర్లు హర్షం వ్యక్తం చేశారు.

## ఎన్నికల కోడ్ రావడంతో తనిఖీలు ముమ్మరం..



టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-పార్లమెంట్ ఎన్నికల నగారా మోగడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. దీనితో వాహన తనికీలు ముమ్మరం అయ్యాయి. టేకులపల్లి మండలంలోని కారుకొండ క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి చెక్పోస్ట్ వద్ద ఆదివారం పోలీసులు వాహన తనిఖీలను ముమ్మరం చేశారు.పెద్దమొత్తంలో నగదు, ఆభరణాలు ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## పది పరీక్షలకు పకడ్బందీ బందోబస్తు -ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )-తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో 10 వ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ ను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు .పరీక్షలు రాయడానికి హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనవ్వకుండా ప్రశాంతంగా సమాధానాలు రాయాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు , విద్యార్థులు పోలీస్ వారి సూచనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల చుట్టూ 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్షా కేంద్రాల దగ్గర అన్ని జిరాక్స్ సెంటర్స్ ముసివేయబడతాయి.ముందుగానే వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది. పరీక్ష రాయడానికి హాజరయ్యే విద్యార్థులు మాత్రమే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరిగుతుంది.గేటు మూసివేసిన తర్వాత ఎవ్వరినీ లోపలికి అనుమతించరు.విద్యార్థులకు,ఇన్విజిలేటర్స్ మరియు ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్స్ నకు కూడా ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు.పరీక్షా కేంద్రంలో ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే దగ్గరలోని పోలీసు వారికి సమాచారం అందించాలని ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.



## పోగొట్టుకున్న ఫోన్ తిరిగి అప్పగింత.



అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-మండల కేంద్రానికి చెందిన గురజాల శ్రీను తన మొబైల్ ఫోన్ ను గత మూడు నెలల క్రితం ఎక్కడో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో బాధితుడి వివరాలు నమోదు చేసి తాజా టెక్నాలజీ ద్వారా ఫోన్ ను గుర్తించి ఆదివారం బాధితుడికి అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు. తద్వారా ఫోన్‌ను పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీష్‌స్టేసన్‌లో అప్పగించాలన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ మురళి,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నేడు ట్రాన్స్ కొ..ఏ ఈ జల్లిపల్లి మహేష్ దంపతుల రిసెప్షన్ వేడుక..



దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )- మండలంలో గత ఐదు సంవత్సరాలుగా ట్రాన్స్ కొ ఏ ఈ గా విధులు నిర్వహిస్తున్న మండలవాసి, స్నేహశీలి, జల్లిపల్లి మహేష్ వివాహ మహొూత్సవం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా వేదమంత్రాల నడుమ ఆప్తుల ఆశీర్వాదాలు ఘనంగా నిర్వహించిన విషయం తెలిసిందే కాగా నేడు సత్తుపల్లి మండలం గంగారం వాసు గార్డెన్స్ ఫంక్షన్ హాలులో రిసెప్షన్ వేడుక కన్నుల విందుగా జరగనుంది సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట మండలలో ఎంతోమంది ఆప్తులను, స్నేహితులను ఏర్పరుచుకున్న ఏ ఈ మహేష్ నూతన దంపతుల రిసెప్షన్ వేడుక కన్నుల విందుగా సోమవారం జరగనుంది.

సూర్య

సోమవారం 18, మార్చి 2024

# కులగణన చేసి దామాషా ప్రకారం మాదిగలకు రిజర్వేషన్లు ఇవ్వాలి

## –మాదిగ జెఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి







పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కులగణ చేస్తామని ప్రకటించిన దృష్టా గణన అనంతరం మాదిగల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు రిజ్వేషన్లు కల్పించాలని మాదిగ జెఏసి వ్యవస్థాపకులు, తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. ఆదివారం అశ్వాపురం మండలంలో మాదిగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించి మాదిగలకు న్యాయం చేయాలని పోరాడుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డిమాండ్ చేసిన విధంగా మాదిగలకు 7 శాతం కల్పిస్తే నష్టం జరుగుతుందని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో మాదిగల జనాభా 12 శాతం ఉన్నారన్నారు. ఎస్సీ వర్గీకణ పై సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి మాదిగ కార్యాచరణ తీసుకుంటుందని పిడమర్తి రవి స్పష్టం చేశారు. ఈనెలలో రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసి ఈ నెల 30 వ తేదిన సంగారెడ్డి మాదిగలతో బహిరంగ సభ నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ సభకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తామని చెప్పారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీ మాదిగల ఓట్లను కొల్లకొట్టెందుకి ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఎత్తుకుందని విమర్శించారు. వంద రోజుల్లో వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చిన బిజెపి పదేళ్లుగా అధికారం చెలాయిస్తూ ఎన్నికల సమయంలో ప్రధాన మంత్రి సరేంద్ర మోదీ వర్గీకరణకు మద్దతు పలుకుతున్నరని ఎద్దేవా చేశారు. వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి న్యాయం చెయ్యాల్సిన ప్రధాన మంత్రి వర్గీకరణ కు హామీ ఇవ్వట మేమిటని పిడమర్తి ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాలని మాదిగలకు పిడమర్తి రవి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి దీరన్,మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మిరియాల నరసింహారావు,మాదిగ సంఘం సీనియర్ నాయకుడు సొంపల్లి తిరుపతి, ఎమ్ జే ఎఫ్ డివిజన్ అధ్యక్షులు కోడారి వెంకటేశ్వర్లు, ఎంహెచ్ది నాయకులు గొల్లపల్లి నరేష్ కుమార్, చెరుకుపల్లి దుర్గారావు, చుంచు సందీప్, గద్దల చందు, గద్దల గౌతమ్, భానుప్రసాద్, చందూ, పొడుతురి ప్రసాద్, దేవమణి, రాజశేఖర్,శ్రీను తదతరులు పాల్గొన్నారు.

# మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు లైటింగ్ ఏర్పాటు చేయాలి

## –ప్రమాదాలను నివారించాలి

## –ఎమ్మెల్యే కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వినతి



మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)– మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు ఆర్ అండ్ బి ప్రధాన రహదారిపై లైటింగ్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు పాయం. వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్( ప్రజాపంథా) నాయకులు వి. జానయ్య, పి. సంజీవరెడ్డి మాట్లాడుతూ మణుగూరు నుండి బీటీపీఎస్ కు బొగ్గు రవాణా కోసం రోజు వందలాది బొగ్గు టిప్పర్లు రాత్రి, పగలు తిరుగుతుంటాయని, ఇవి కాకుండా ఇసుక లారీలు, కార్లు, ద్విచక్ర వాహనాలు తదితర వాహనాలు ఈ రహదారి గుండా అనేకం తిరుగుతుంటాయని అన్నారు. ఈ రహదారిలో ప్రధానంగా రాత్రి సమయాలలో అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఈ ప్రమాదాలకు డ్రైవర్ల అతివేగం, నిర్లక్ష్యం ఒక కారణం అయితే ఈ రహదారి మొత్తం చీకటిగా ఉండటం వలన సరిగా కనపడక పోవడం వలన కార్లు, ద్విచక్ర వాహనాలు బొగ్గు టిప్పర్లు ఢీకొని అనేక ప్రమాదాలు సంభవించి అంగవైకల్యం కావడం, ప్రాణాలు కోల్పోవడం లాంటివి సంభవిస్తున్నాయి. గేదెలు తదితర మూగజీవాలు కూడా ప్రమాదాల బారిన పడుతున్నాయి అని అన్నారు. మణుగూరు నుండి జానంపేట వరకు సెంట్రల్ లైటింగ్ కోసం బీటీపీఎస్ సిఎస్ఆర్ నిధుల నుండి లక్షలాది రూపాయలు వెచ్చించి స్తంభాలు వేసి, వైర్లు లాగినప్పటికీ పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాకపోవడం వలన ఉపయోగం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి లైటింగ్ ఏర్పాటుచేసి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఎమ్మెల్యే గారు కూడా దీనిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో రాజకుమార్ తదితరులు ఉన్నారు.

# ఇల్లందు మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా ప్రొద్దుటూరి నాగేశ్వరరావు ఎన్నిక

## – హెూర హెూరిగా సాగిన ఆర్యవైశ్య ఎన్నికలు

## –ప్రత్యర్థి గౌరీశెట్టి పై 61 ఓట్ల మెజార్టీతో గెలిచిన పొద్దుటూరు

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–ఆదివారం నాడు జరిగిన ఇల్లందు మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుని ఎన్నికల్లో ప్రొద్దుటూరు నాగేశ్వరరావు 61 ఓట్ల మెజార్టీతో గౌరిశెట్టి కృష్ణ పై గెలుపొందారు. మండల పరిధిలో మొత్తం 517 ఓట్లు ఫోల్ కాగా ప్రొద్దుటూరు నాగేశ్వరరావుకు 289, ప్రత్యర్థి గౌరిశెట్టి కృష్ణకు 228 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు స్థానిక ఆర్యవైశ్య సత్రంలో ఉత్కంఠ భరితంగా ఎన్నికలు జరిగాయి. సాధారణ, సార్వత్రిక ఎన్నికలను మరిపించే విధంగా ఎన్నికలు జరగడంతో పట్టణ ప్రజలు అవాక్కైపోయారు. గతంలో ఎప్పుడు ఈ విధంగా ఎన్నికలు జరగలేదని, సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా అధ్యక్షున్ని ఎన్నుకునే వారిని, ఇద్దరు ప్రత్యర్థుల మధ్య సయోధ్య కుదరకపోవడంతో ఎన్నికలను నిర్వహించాల్సి వచ్చిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య సంఘం తరపున ఎన్నికల అధికారిగా వచ్చిన వినోద్ కుమార్ చింతల తెలిపారు. ఎన్నికలలో పకడ్బందీగా ఎలాంటి బంధుప్రీతి లేకుండా నిర్వహించమని ఆయన తెలిపారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ఇరువురు స్నేహభావంతో ఉంటూ ఆర్యవైశ్య సంఘ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.



# ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

## –డీసీఎం ఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) – ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలు పాటించాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎం ఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధి అల్లూరి సెంటర్ లోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఆరోగ్య అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వావ్ హెల్త్ సేవలను కొత్వాల ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ మనం తినే ఆహారం వలన శరీరంలో కొవ్వు అధికంగా పెరిగి అనేక రకాల ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి వాటికీ వావ్ హెల్త్ యాప్ ద్వారా చేకేప్ లు నిర్వహిస్తూ ఆరోగ్య సేవలను అందించే కార్యక్రమానికి నిర్వాహకులు శ్రీకారం చుట్టారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బాడిశ శంకర్ రావు, బాడిశ ప్రవీణ్ కుమార్, షేక్ హుస్సేన్, బంగారం వర్తక సంఘం అధ్యక్షులు పసుమర్తి రాము, వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్, అడ్వకేట్ మల్లెల ఉషారాణి, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, కోండం వెంకన్న, పులి సత్యనారాయణ, శాంతి వర్ధన్, గండు భరత్, కాపర్తి వెంకటాచారి, కేశబోయిన కోటేశ్వరరావు, గల్లా శోభన్ బాబు, ఉపాధి హామీ రంగా, బుడగం రవి, తదితరులు పాల్గొన్నారు.

# గొత్తికోయలకు నిత్యావసర వస్తువులు పంపిణి



లక్ష్మీదేవిపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ )–లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం పంచాయతీ పరిధిలో ఉన్న మధ్యగుంపు గొత్తి కోయ గ్రామంలో స్థానిక అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో పాల్వంచ ప్రశాంత్ నగర్ కాలనీ చర్చి పాస్టర్ దయానిది వారి సహకారంతో గర్భాని బాలింతలకు బట్టలు , నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సిడిపిఓ మేరీ , ఆకాష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న తుంబూరు దయాకర్ రెడ్డి











**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

నేలకొండపల్లి మండల కేంద్రంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు నిర్వహించిన ఇఫ్తార్ విందులో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లింలు అత్యంత పవిత్రమైన పర్వదినంగా జరుపుకునే రంజాన్ పండుగ ప్రతీ ఒకరికి సకల శుభాలు కలగచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి భద్రయ్య, చెర్వు స్వర్ణ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## మంత్రి తుమ్మలను కలిసిన రాయల :

**-శభాష్ రాయల , -మంత్రి తుమ్మల :**



**కూసుమంచి సూర్య మేజన్ న్యూస్...**

తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైద్రాబాద్ లో ఆదివారం తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రాయల నాగేశ్వరరావు ,మంత్రి తుమ్మల నాగేశ్వం రావు ను హైద్రాబాద్ లో తన చాంబర్లో కలసి, వారికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం మంత్రి తుమ్మల,రాయలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పరామర్శ

**- అండగా ఉంటామని అభయం**













**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**

అనారోగ్యం, వివిధ కారణాలతో ఖమ్మం రూరల్ మండలంలో మృతి చెందిన వారి ఇళ్లకు కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. తొలుత సత్యనారాయణపురంలో మెట్ట సుదర్శన్ రెడ్డి, అనుముల రావనరసమ్మ ఇళ్లకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత రెడ్డిపల్లి లో ఉప్పల కృష్ణ, అనుముల కౌసల్యల గృహాల్లో ఓదార్చారు. ఎంవీ. పాలెం లో, కాచిరాజుగూడెం పోలేపల్లి కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు వెలుతూరు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని ఓదార్చి ఇంటి పెద్ద దిక్కైన రామకృష్ణా కుటుంబానికి శీనన్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటదని అన్నారు. గోళ్లపాడు తీర్దాల మంగళగూడెం పోలిశెట్టి గూడెం జాన్పాడుతండా పడమటి తండా దారేడు కామంచికల్లు రామన్నపేట దానవైగూడెం పలు కుటుంబాలను పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గురై.. చికిత్స పొందుతున్న కనకటి నారాయణరెడ్డి ని పరామర్శించారు. ఈ సందర్భంగా పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. ఎవరూ అధైర్య పడవద్దని మంత్రి పొంగులేటి శీనన్న అందరికీ అండగా ఉంటారని అభయమిచ్చారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు వర్తింప చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి మద్ది కిషోర్ రెడ్డి లింగ నాగర్జున భుజంగ రెడ్డి తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి బండి జగదీష్ పాండయ్య మద్ది మల్లారెడ్డి మద్ది వీరారెడ్డి కొప్పుల చంద్రశేఖర్ బత్తల కూర్మారావు చీకటి శ్రీను చంద్రగిరి నగేష్ మంగ్య నాయక్ గార్ల సతీష్ శేఖర్ కొండం రామస్వామి వెలుతురు బాబు అశోక్ మణి అంజినేయులు యూత్ నాయకులు కుక్క మునేశ్ అంజి మధు మహిళ విభాగం నాగలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షల కోట్ల ప్రజాధనం లూటీ

**-చెప్పింది బారెడు... చేసింది మూరెడు.. ప్రజలను నమ్మించి గొంతు కోసిన బీఆర్ఎస్**

**-ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్ప మార్చిన బీఆర్ఎస్ కు ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారు**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత, సీనియర్ అద్వకేట్ బోడేపూడి విఠల్**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు అధికారం వెలగ బెట్టిన బీఆర్ఎస్ పార్టీ లక్షల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నేత, ప్రముఖ సీనియర్ అద్వకేట్ బోడేపూడి విఠల్ రావు ఆరోపించారు. ఆదివారం మండలంలోని పండితాపురం గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ నేతలు ప్రజలను మభ్యపెట్టి చెప్పింది బారెడు చేసింది మూరెడు అన్న చందంగా ప్రజలను నమ్మించి వారి గొంతు కోశారని విమర్శించారు.ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ ఉండటంతో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ప్రజల్లో తాము పట్టు కోల్పోతామనే దురు బుద్ధితో బీఆర్ఎస్ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలకులు అప్పుల కుప్పగా మార్చి లూటీ చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో రైతులు హరి గోస పడ్డారని పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక దళారుల ను ఆశ్రయిస్తే వారు రైతుల్ని నిలువు దోపిడికి గురి చేశారని ద్వజమెత్తారు. గత బీఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతిని ప్రజల ముందు చర్చించడానికి బీఆర్ఎస్ నేతలు బహిరంగ విచారణకు సిద్ధమా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ గిరిజన సంఘం జిల్లా నాయకులు భానోత్ నరసింహ నాయక్, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు మేకపోతుల మహేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి ఉపేందర్ మండల బీసీ సంగం అధ్యక్షులు చల్లా మల్లయ్య, బండి లక్ష్మీ నర్స్ తదితరులు పాల్గొన్నారు.